
కథ

# కష్టాల వంతెన

ఎన్.బి.రామారావు

టేబుల్ మీద టైంపీస్ టిక్‌టిక్ మంటూ తన విధి నిర్వర్తిస్తోంది. శ్రీనివాస్‌కి మనస్సు ఏమీ బాగోలేదు. అలా బాగోకపోవడానికి అతనికి ప్రత్యేకమైన కారణాలేమీ అక్కర్లేదు. ఏదో యింతదాన్ని గురించి అంతగ ఆలోచిస్తూ ఉంటాడు. మొదటనుంచీ అతని తత్వమే అంత!

ఎప్పుడూ ఉన్నవాటికే, అప్పుడే ఏదో కొత్త సమస్య వచ్చినట్లుగా బాధపడుతూ ఉంటాడు. చేయదల్చుకున్నపని ఏదైనా, దానిని గురించి తాను ముందుగా బాగా ఆలోచిస్తాడు. తాను తీసుకొనే నిర్ణయం తనకి నష్టమైనా ఎవరికీ బాధ కలిగించకూడదని అతను అస్తమానం ప్రయత్నం చేస్తూ వుంటాడు. జీవితంలో ఏదో పోగొట్టుకున్న వాడివలె అప్పుడప్పుడు కంగారు పడుతూ ఉంటాడు. ఏదో



వెలితిగా ఉందనీ, ఆ లోటు ఎప్పటికి తీరుతుందో, ఎలా తీరుతుందోనని ఆలోచిస్తూ ఉంటాడు. అతను అలా తరచుగా నిరాశ చెందడానికి ఏదైనా పెద్దగా ఆశలు పెట్టుకుంటాడా అంటే అదీ కనిపించదు. ఏమీ చేయాలో తోచక, కాసేపు తీసి చూద్దామని డైరీ తీశాడు శ్రీనివాస్. ఏం చేయాలో తోచనప్పుడు గత అనుభవాలను గుర్తు చేసుకునేందుకు డైరీ చూసుకోవడం అతనికి అలవాటే. అలా తాను రాసుకున్న డైరీని ఎన్నిసార్లు చూసుకుంటాడో అతనికే తెలియదు. డైరీ మనిషి మనస్సుకీ, పరిస్థితులకీ అద్దం లాంటిదని అతని నమ్మకం!

"ఈ పాడు జీవితంలో జ్ఞాపకం ఉంచుకోవాల్సిన వాటికంటే మర్చిపోవలసినవే హెచ్చు."

"ఆశయాలకీ, పరిస్థితులకీ మధ్య ఎక్కడో తప్పితే సమన్వయం కుదరడం లేదు"

"బస్సు ప్రయాణంలో నా పక్కన కూర్చున్నాయన పేపరులో యాక్సిడెంట్లు, మందుపాతర పేళ్లుల్లు, ఆత్మహత్యలు, యుద్ధాలు చదివి పేపరు మడిచి పక్కన పెట్టి, బ్రహ్మంగారు చెప్పినట్లు, ఈ విధ్వంసం అంతా ప్రపంచం ముగిసిపోవడానికే అని నన్ను చూస్తూ నిట్టూర్చాడు"

"రోజూ ఉదయం, సాయంత్రం మా ఆఫీసు ఎదురుగా ఉండే స్కూల్ పిల్లలంతా కలిసి వందేమాతరం, జనగనమన ఆలపిస్తూ ఉంటే వినడానికి చాలా బాగుంటుంది"

"ఆఫీసులో సూపరింటెండెంట్‌తో అనవసరంగా పోట్లాడాను. తర్వాత అనిపిస్తుంది, నేను కూడా కొంచెం తొందరపడ్డానేమోనని. ఆయన కూడ పాపం, ఏ బాధల్లో ఉన్నాడో, కొంచెం ఉద్రేకపడ్డాడు. స్వతహగా మంచివాడే ఆయన కూడా1 ఏదో అయిపోయింది! వెరీ అన్ హ్యాపీ ఇన్సిడెంట్!"

"ఇంటి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. డబ్బు ఏదైనా పంపమని కాకపోయినా, అవసరమున్నట్లుగా, నిజమే! ఈ మధ్య ఇంటికి ఏమీ పంపలేదు. వాళ్లంతా తిట్టుకుంటూ ఉండి ఉంటారు. నాన్నగారు సరే. జీతమంతా ఏం చేస్తున్నావురా!... అని ప్రతివాడూ అడగడమేం బాగోలేదు. వీళ్లింకా ఎక్కడో ఉన్నారు. డబ్బుకి విలువ చచ్చిపోయిందని వీళ్లెవరూ గుర్తించినట్లూ లేదు."

"నేను వీళ్ల మల్లే ఈ లోకంలోకి వచ్చాను. గాలి మల్లే ఈ లోకంలోంచి పోతాను. చలం పుస్తకాల్లో. మరొకటి కూడ రాసుకోవాలి. తల్లి గర్భం నుంచి బైటపడని వానికే నిజమైన శాంతి సౌభాగ్యాలు"

"నైట్ కాలేజీలో చేరితే బాగుండును. రిజిస్ట్రార్ ఆఫీసులో టెంపరరీ టైపిస్ట్ ఉద్యోగం దొరికింది. పర్మినెంట్ విషయమై కోర్టులో వేసినా కేసు ఎప్పుడు తేలుతుందో అంతా కాలనిర్ణయం."

"అందమైన పాతికేళ్ల ఇండియా అమ్మాయి ఇంటర్నెట్ ద్వారా ఇటలీలోని అబ్బాయిని ప్రేమించి పెళ్లి చేసుకుందిట, ప్రేమ చాలా చాలా గుడ్డిది.

"ఆస్కార్ అవార్డ్ పొందిన 'అమెరికన్ బ్యూటీ' అనే ఇంగ్లీషు సినిమా చూశాను. వస్తు వినిమయ ప్రపంచంలో స్వార్థపరుడవుతున్న మనిషి, ఛిన్నాభిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థ, నైతిక విలువల్ని అద్భుతంగా చిత్రీకరించాడు దర్శకుడు.

శ్రీనివాస్ డైరీలో అలా పేజీలు తిప్పుతూనే ఉన్నాడు. అందులో మంచివున్నా, చెడు ఉన్నా అలా చదువుకుంటూ ఉండడం అతనికి అలవాటు. అందులోని అందమైన అనుభవాలు తీయని జ్ఞాపకాలనూ, అనుభూతులను రేకెత్తిస్తాయి కాబట్టి. కష్టాలేవైనా ఉంటే, అటువంటి గడ్డు రోజులు గడిపాను కదా! అనే ధైర్యాన్ని కలిగిస్తాయి కావున. తను అప్పుడప్పుడూ డైరీ చదువుకుంటూ ఉంటానని అతను స్నేహితులతో చెప్తు ఉంటాడు.

"సిగ్మండ్ ఫ్రాయిడ్ చెప్పాడు. టైమంటూ ఉంటే ప్రతి రాత్రీ, ప్రతివ్యక్తీ తీరని కోరికలతో ఏడుస్తూనే ఉంటాడు. కాని కళ్లల్లోకి నీళ్లు రాకముందే నిద్ర వచ్చేస్తుంది"

"పీటర్ ఆత్మహత్య చేసుకున్నాడు. పావం తను ప్రేమించే వాళ్లు దొరక్క? తనని ప్రేమించే వాళ్లు దొరక్కా?"

"పెద్ద పెద్ద డిగ్రీలకు కూడ విలువపడిపోయిన ఈ రోజుల్లో నా డిగ్రీ దేనికి చాలదు. నైట్ కాలేజీలో ఈ ఏడైనా చేరితే బాగుండును"

"ఈ రోజు కాస్సేపు భగవద్గీత చదువుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంది. గీత గీసుకుని కూర్చుని దాటడానికి భయపడతాడు అర్జునుడు. ఆ గీత చెరిపేసి, మరోగీత గీసి అక్కడ దాకా రావచ్చునంటాడు కృష్ణుడు. ఈ అర్జున గీతలూ, భగవద్గీతలూ నిత్యజీవితంలో మనుష్యుల్నీ మనుష్యుల స్వభావాన్ని తమషాగా చిత్రిస్తూ ఉంటాయి"

"శిథిల దేవాలయంలో ఏమీ లేకపోయినా దేవుడు విగ్రహం అయినా ఉంటుంది. బతికి చెడ్డవాళ్ల పాతకథల్లో బొత్తిగా ఏమీ మిగలదు!"

శ్రీనివాస్ వల్లెటూరి మధ్యతరగతి కుటుంబంలో ముగ్గురమ్మాయిల తర్వాత పుట్టిన వంశోద్ధారకుడు. చిన్నతనంలో కొంచెం గారాబంగానే పెరిగినా, ఆ తర్వాతా తర్వాత సంసారం పెద్దదవటం వలన ఆర్థికమైన యిబ్బందులతో కష్టసుఖాలను తెలుసుకునే అవకాశం లభించింది అతనికి. మరీ పసితనంలో తాను ఏదో పెద్దచదువులు చదవాలనీ, మంచి హోదా గల ఉద్యోగం తనకు రావాలనీ, ఎన్ని కలలు కన్నాడు కానీ, పోనుపోను తన స్థాయి ఎక్కడ ఉన్నదీ తెలుసుకున్నాడు. తండ్రి ఎలిమెంటరీ స్కూల్ హెడ్‌మాస్టార్ అయినా కూడా. ఆయన జీవితం చాలాకాలం పాటు సాఫీగా గడిచిపోవడానికి మొదట్లో స్వంతఇల్లూ, కొంతపొలం ఉండడంతో ఇద్దరమ్మాయిల పెళ్లిళ్లు చెయ్యగలిగాడు. ఉన్న ఆస్తి హారతికర్పూరం అయింది. శ్రీనివాస్‌కి బాగా కాకపోయినా కొద్దో గొప్పో యివన్నీ తెలుసూ, ఈ మధ్యతరగతి కుటుంబాల్లో పిత్రార్జితం అంతా పెళ్లిళ్లూ, బారసాలలూ, అన్నప్రాసనలూ, అల్లుళ్ల అలకలు తీర్చడం వరువు, ప్రతిష్టలంటూ ఊళ్లో వాళ్లకి బూరెముక్కలు తినపించడం. వీటికిందే పోతుందని శ్రీనివాస్‌కి ఒక పెద్ద నమ్మకం. అలా అనీ దానికి విరుగుడు ఏం చేయాలో అతనికీ సరిగా తెలియదు. వరువూ, మర్యాద, గౌరవం, మానవత్వం ఇలాంటి మాటలకి ఏమీ విలువ ఇవ్వనివాడు ఆర్థికంగా ప్రయోజకుడవుతాడని, కొందరిని చూశాక అతనికి అనిపిస్తూ ఉండేది. ఆస్తుల వరిస్థితి అట్లా ఉంటే, నెలనెలా వచ్చే జీతాలు వంవకాలకే సరిపోతుందని అతని అనుభవం. ఆఫీసులో క్యాంటీనువాడి దగ్గర్నుంచి, ఇంట్లో పనిమనిషి దాకా... అందరు కూడా వాళ్లకి రావల్సిన వాటాల కోసం నెలనెలా కాచుక్కూచుంటారు. ఈ మధ్యతరగతి మనుష్యులకి నిత్యావసరాల కంటె చిల్లర ఖర్చులు ఎక్కువగా ఉండడం అతనికి కొంత ఆశ్చర్యంగానే ఉండేది. వాళ్ల ఇంట్లో కాపురముంటున్న రాజారావు కుటుంబాన్ని చూశాక అతనికి తన అభిప్రాయాల్లో నమ్మకం కలిగేది.

డైరీలో పేజీలు శ్రీనివాస్ వేళ్ల మధ్య పరిగెడుతున్నాయి.

"నాన్నగారి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. భీమవరం సంబంధం వాళ్లు వచ్చి మాలతిని చూసుకుని వెళ్లారు. కట్నం రెండులక్షలకు తగ్గనన్నారు. పైగా లాంఛనాలు కూడా



## పెళ్లయినంత మాత్రానా...!


పెళ్లవగానే హీరోయిన్లు రిటైరై పోవటం సినీరంగంలో అతి మామూలు. దాన్ని గురించే మాధురికి కోపం వచ్చింది. "అసలీ ప్రశ్న హీరోల నెందుకని అడగరు? హీరోయిన్లకు పెళ్లవగానే, లేదా తల్లి కాగానే రిటైరై పొమ్మంటారు. ఏం, పెళ్లయితే, తల్లయితే మాలోని ప్రతిభంతా మాయమైపోతుందా? పురుషుల క్కూడా పిల్లల వట్ల బాధ్యతలుంటాయి కదా? పిల్లల కోసం మేము మా కెరీర్లు వదిలేసుకుని పిల్లలకే అంకిత మైపోవాలా? మాక్కూడా కెరీర్లున్నాయి కదా. వాళ్లూ మాతో అన్నిట్లోనూ పాలు వంచుకోవాలి. ప్రసవం తరువాత కూడా నేను నటిస్తాను. మా అత్తింటివారు దానికేమీ అభ్యంతరం చెప్పరు. నిజానికి ఈ ప్రెగ్నెన్సీని ఓ షార్ట్ బ్రేక్ అనుకుంటున్నాను. అటుపైన మామూలుగా సెట్ల మీదికొచ్చేస్తాను" అంటూంది మాధురి. ఇప్పుడు కూడా చిత్రాల్లో అవకాశా లొస్తున్నాయి కానీ, తనే అంగీకరించటం లేదట.

ఎస్.

## అభిమాని ఆగడం

బాలీవుడ్‌లో కొందరు తాము చేసిన మంచి పనులను గురించి చెప్పుకునేందుకు ఇష్టపడరు. వారిలో ఒకడు జగ్గూదాదాగా పరిశ్రమలో పిలుచుకునే జాకీష్రాఫ్. టెలీసీరియల్ 'శక్తిమాన్'లోని ఓ సాహసకార్యాన్ని అనుకరించి ఒళ్లు కాలిన ఓ బాలాభిమాని ఆస్పత్రి పాలయ్యాడు. సీరియల్ హీరో ముకేశ్ ఖన్నాకు ఈ సంగతి తెలుసో, తెలియదో కానీ, ఆ పిల్లవాడి తల్లిదండ్రులు మాత్రం జగ్గూదాదాను కలుసుకోగలిగారు. ముంబయిలోని ఖరీదైన ఆస్పత్రి బ్రీచ్ కాండీలో అతనికి చికిత్స జరుగుతున్నది. జగ్గూను అందరూ భిడ్డూ అని కూడా పిలుచుకుంటారు, ఆపదల్లో ఆదుకుంటాడని. ఇంత చేసినా దాన్ని గురించి తన యూనిట్ వారందరినీ హెచ్చరించాట్ట, ఎవరికీ ఏమీ చెప్పే పని లేదని. దటీజ్ జాకీ!

ఎస్.



కావాలట. మనం ఎక్కడ తూగగలం అలాంటి వాళ్లతో? ఇప్పుడు పెళ్లి చెస్తే సరిపోదు కదా? ప్రతిదీ అదే ఫక్కీలో జరిపించాల్సి వస్తుంది. మనకు అన్ని విధాలా అనువైన సంబంధం వచ్చినప్పుడే చేద్దాం! పెద్దవాళ్లిద్దరి పెళ్లిళ్లే నయం. చురాగ్గా అయిపోయాయి. ఏమిటో ఈ చిన్నతనంలోనే నీకు ఈ బరువులూ, బాధ్యతలూ... అని చెప్పి బాధపెట్టాల్సి వస్తోంది"

నిజమే. ఆ ఉత్తరం వచ్చిన రోజున తానుకూడా చాలా బాధ పడ్డాడు. కాని తను ఏం చెయ్యగలడు? అక్కయ్యలిద్దరి పెళ్లిళ్లు చేసే టైమ్‌కి ఏదో ఆస్థి ఉంది కాబట్టి గడిచిపోయింది. చివరక్కయ్య పరిస్థితి వచ్చేటప్పటికి గడ్డురోజుల్లో ఈ కట్నాల బాధొకటి విపరీతంగా ఉంది. ఈ ఒక్క పెళ్లి ఎలా అవుతుందో. తన ఉద్యోగం స్థిరపడినా బాగుండు.

"ఇంటి దగ్గర్నుంచి మరో ఉత్తరం వచ్చింది. పెద్దక్క పురిటికి వచ్చింది. ఇప్పుడు ఏడో నెల. వాళ్లాయనా వచ్చి దిగబెట్టి నాలుగురోజులుండి వెళ్లిపోయాడు. నీ ఆరోగ్యం కాపాడుకుంటు ఉండు. దూరాన ఒక్కడివే ఉంటున్నావు"

ఈదురుగాలి రివ్వున వీచింది. ఆ గాలికి తలుపులు దబదబా కొట్టుకున్నాయి. వెళ్లి తలుపులకి చిడతలు పెట్టి వచ్చాడు.

కాసేపాడైరీని మూసి పక్కకు పెట్టాడు. ఎంత అభిమానించినా ఒక్కోసారి డైరీ మీద కోపంకూడా వస్తుంటుంది అతనికి. రోజులు గడిచిపోయిన కొద్దీ మర్చిపోవల్సిన సంఘటనలను కూడా అవి గుర్తుకి తెస్తూ ఉంటాయి. గోడమీద క్యాలెండరు గాలికి రెపరెపలాడి క్రిందపడిపోయింది. దానిని తీసుకెళ్లి మళ్లీ మేకుకి తగిలించాడు. ఏళ్లకి ఏళ్లు గబగబా పరుగెడ్తున్నట్టూ అనిపించింది అతనికి. తను హైదరాబాద్ వచ్చి అప్పుడే మూడేళ్లయింది. మూడేళ్ల నుంచీ తాను ఏం చేస్తున్నట్లూ? ఏమీ సాధించలేకపోయాడు తను. కేవలం తన పొట్ట తాను పోషించుకుంటున్నాడంతే. ఏళ్లకి ఏళ్లు నెలల మాదిరిగా పరుగెడ్తున్నాయి. కాలానికి ఇంతవేగం ఎట్లా పెరిగిందో? మనిషి చేయదల్చుకున్నదేమీ చేయలేకపోవచ్చు! అతను అలాగే ఉండిపోవచ్చు!... ఇవేమీ కాలానికి నిమిత్తం లేదు. ప్రతివాడినీ కాటికి దగ్గరగా తీసుకుపోవటమే కాలం కర్తవ్యం. నెలవగానే క్యాలెండరు కాగితాలు చిరిగిపోతాయి. కొత్త సంవత్సరం రాగానే గోడమీద క్యాలెండర్లు మారిపోతాయి. కాని మనిషి పాత మనిషే మిగిలి ఉంటాడు. అతనిలోని ఆ పాత ఊహలకి ఓ రూపులేక, ఎప్పటివో ఆ పాత కోరికలు ఇంకా తీరక అవన్నీ అలానే నిల్చిపోయి ఉంటాయి. అయితే కాలం అలా పరుగెత్తి ఏం ప్రయోజనం? ఎవరికి ఉపయోగం? ఎందుకంత హడావుడిగా సంవత్సరాలు దొర్లిపోతున్నాయి? 'నిన్న' ఎలా వెళ్లిందో, రేపు కూడా అలాగే వస్తే కొత్తదనం ఏముంటుంది? బ్రతుకులో అందం ఎక్కణ్నుంచి వస్తుంది? అలా కాకూడదు వచ్చేరోజులు అందంగా రావాలి. అందరికీ ఆనందాన్ని తేవాలి. అలా కాకపోతే అసలు రానక్కర్లేదు. గతం గురించి ఆలోచించక్కర్లేదు. భవిష్యత్ గురించి ఊహించుకోక్కర్లేదు. డైరీలు వృథా! ఈ క్యాలెండర్లు వృథా! మనుష్యులు సాధించలేనవి ఏం సాధిస్తాయి అవి? ఎక్కడో చదివాడు తను... నిన్నా, రేపు అనేవాటికి ఈ రోజు అనేది 'కట్టని వంతెన'ట! ఎంత బాగుంది! కాని తను నిన్న గురించి మర్చిపోవాలి. రేపు గురించి ఆలోచించకూడదు. మహా అయితే కొద్దిగంటలకు మించి అసలు ఊహించకూడదు. అసలు కాలమానం గంటలకిపైన మరే కొలత ఉండకూడదు. ప్రతివాడి మాట తనకు తెలియదు. కాని తాను మట్టుకు ఎప్పటికీ ఆ వంతెన మీదే నడుస్తాడు. ఆ రోజు చల్లగా వీచే ఆ గాలులూ, ఏ రోజూ అందంగా కెరటాల మీద మిలమిలా మెరిసే సూర్యుని బంగారు కిరణాలూ, భూమితో రకరకాల దోబూచులు ఆడుకునే చందమామ... అవి చాలు తనకు. తను ఏ ఒడ్డుకీ కూడాపోడు! ఎప్పటికీ ఆ వంతెన మీదే అలా అనంతంగా నడుస్తూ ఉంటాడు. ఎప్పుడో, తప్పనిసరిగా గుర్తుకి వస్తే ఆ ఒడ్డు మీద జనం పడే బాధలకి తానొక కన్నీటిచుక్క రాలుస్తాడు, అంతే!

శ్రీనివాస్ క్యాలెండర్, డైరీలు తీసి డ్రాయర్లో పడేశాడు!

టైం పీస్ మాత్రం టిక్‌టిక్ మంటూ తన విధి సక్రమంగా నిర్వర్తిస్తోంది. ■